# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు" లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్మెంట్ పంపిణీ**
**-జిల్లాలో 23433 మందికి 2,53,53,229 రూపాయలు లబ్ధి**
**-జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి సొంత ఇంటి కలను నిజంచేస్తూ "నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు" లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్మెంట్ అందించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా 2లో

సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 19 జనవరి 2024 : పేజీలు 11






## అన్నమయ్య జిల్లా కలెక్టర్ సస్పెన్షన్!

**-కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికలకు ఓటర్ గుర్తింపు (ఎపిక్) కార్డులను అక్రమంగా డౌన్లోడ్, మార్ఫింగ్, దొంగ ఓట్ల వ్యవహారంపై కేంద్రఎన్నికల సంఘం చర్యలు. తీసుకుంది. అప్పటి తిరుపతి కమిషనర్‌గా ఉన్న. ప్రస్తుత. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష. ఐడితో వేల సంఖ్యలో గుర్తింపు (ఎపిక్) కార్డులను డౌన్లోడ్ చేసినట్లు ఈసీ విచారణలో బయటపడటం తో ఈసి చర్యలు.తీసుకొన్నారు. భారతీయ జనతా పార్టీ ఫిర్యాదుతో రెండేళ్ల తర్వాత చర్యలు తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం. అన్నమయ్య జిల్లాలో చిన్న పొరపాటు చేసే అధికారులపైనే వెంటనే సస్పెండ్ అంటూ చర్యలు తీసుకునే కలెక్టర్ గిరీష ఎస్ ఇంత పెద్ద తప్పు చేశారంటే అన్నమయ్య ప్రజలు నమ్మశక్యంగా లేరు. ఏది ఏమైనా అన్నమయ్య జిల్లాను ఎంతఅభివృద్ధి పదంలో నడిపించిన కలెక్టర్ గిరీష్ పీఎస్ అన్నమయ్య జిల్లాకు తిరిగి ఎలాగైనా కలెక్టర్గా వస్తారని అన్నమయ్య జిల్లాలోని ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా ప్రజలు అనుకుంటున్నారు.




## పేదల సొంతింటికల సాకారంలో
# ప్రభుత్వ సాయం అభినందనీయం

**-కలెక్టర్ వి.విజయ్ రామరాజు**
**-ఎన్.పి.ఐ. (నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు) లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్ మెంట్ మొత్తాన్ని విడుదల చేసిన ముఖ్యమంత్రి**
**-జిల్లాలో 1,00,128 గృహాలు మంజూరు కాగా... 30,801 గృహాలు పూర్తి**
**-జిల్లాలోని 77,147 మంది ఎస్.హెచ్.జీ. హౌసింగ్ లబ్దిదారుల్లో 33,046 మందికి రూ.3.33.కోట్ల మొదటి దశ రుణ రాయితీ మంజూరు**

**కడప, మేజర్‌న్యూస్:** పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వడ్డీ రాయితీ విధానంవల్ల లక్షలాది మంది పేదలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. ఎన్.పి.ఐ. (నవరత్నాలు పేదలందరికీఇళ్లు) గృహ రుణ లబ్దిదారులకు తొలిదఫా వడ్డీ రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని బటన్ నొక్కి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగింది. వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు బద్వేలు ఎమ్మెల్యే డా. డి.సుధా, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర ఉద్యాన సలహాదారు పి.శివ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర పీఆర్ అండ్ ఆర్డీ సాలహాదారు నాగార్జున రెడ్డి, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరయ్యారు.ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లాలోని 33,046 మంది ఎస్.హెచ్.జీ. హౌసింగ్ మిగతా 2లో




## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గేటు వసూలు చేయాలి

**-మున్సిపల్ ఇంచార్జ్, చైర్మన్, కమిషనర్‌లు**

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ కూరగాయల మార్కెట్, జంతువుల శాల, లారీలకు కు సంబంధించి వేలంపాటను గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వివి నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇంచార్జ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాదులుహాజరై వేలంపాటను నిర్వహించారు. మిగతా 2లో





## కచోచ షరీఫ్ దర్గా పీఠాధిపతికి ఘన సన్మానం



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప పర్యటన సందర్భంగా నగరంలోని కడప సంఘం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఔలియా ఇక్కరామ్ కాన్ఫరెన్స్‌లో ఈసన్మాన కార్యక్రమం నిర్వహించారు. కచోచ షరీఫ్ దర్గా పీఠదిపతి అల్లామా,మౌలానా, ముఫ్తి ఫాజిలే బాగ్దాద్ సైయ్యద్ షా హాసన్ అస్కరి మియా అష్రఫీ ఉల్ జీలానికి కడప పర్యటన సందర్భంగా వారికి అస్తనయే హజరత్ సయ్యద్ షా గౌస్ శర్మద్ ఖాద్రి రహ్మతుల్ల అలైహ్ సజ్జదనాషీన్ సైయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి ఘనంగా సన్మానించారు.

## చంద్రబాబు పిలుస్తున్నారు రా... కదలి రా...

**-మాజీ ఎమ్మెల్సీ దేవగుడి**



**జమ్మలమడుగు, మేజర్ న్యూస్:** మనల్ని,మన రాష్ట్రాన్ని నాలుగున్నర ఏళ్లకు పైగా పీల్చి పిప్పి చేసిన రాష్ట్ర ప్రభుత్వం దురాగతాల పై అవగాహన కల్పించడం కోసం,అరాచక పాలన విముక్తి కోసం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు రా..కదలిరా అని పిలుపునిచ్చారు. కమలాపురంలో శుక్రవారం 19వ తేదీన భారీ బహిరంగసభలో ఆయన పాల్గొంటారు. నియోజక వర్గం నుంచి అన్ని మండలాల తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు భారీగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్సీ దేవ గుడి నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాబోయే ఎన్నికల కోసం తెలుగుదేశం శ్రేణులు,ప్రజలు కదం తొక్కుతున్నారని,వారికి మార్గ నిర్దేశకత్వం చేయడానికి ప్రజల నాయకుడు,తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కమలాపురం వస్తున్నారని తెలిపారు. జమ్మలమడుగు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి వాహన సదుపాయం కల్పించామని తెలిపారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పరిశీలకులు రామకృష్ణ బిరు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ద్రోహి జగన్మోహన్ రెడ్డి

**-ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం**



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దళిత నాయకులు పనతల సురేష్ మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడుతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గారు ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని చాలా సిగ్గుచేటు అని ఎంతోమంది దళితబిడ్డలు ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా వెహికల్ కొనుక్కోవడం చిన్న పరిశ్రమలు పెట్టుకోవడం చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి ఉన్న ఈ సప్లై నిధులను వారినోట్లో మట్టికొట్టి ఆ డబ్బులన్నీ తీసుకెళ్లిపోయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దళితులపట్ల జగన్మోహన్ రెడ్డికున్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు వ్యతిరేకం కాదు ప్రభుత్వ ఖజానా నుండి ఖర్చుపెట్టి ఏర్పాటు చేస్తే బాగుందని వేలాదిమంది దళిత బిడ్డల నోట్లో మట్టి కొట్టి ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇప్పటికైనా దానికి ఖర్చుపెట్టిన డబ్బుల్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు మన్నించి ప్రభుత్వ ఖజానా నుంచి విగ్రహం ఏర్పాటుకు నిధులను తీసుకోవాలని బిజెపి డిమాండ్‌చేస్తుంది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుకుంట రమేష్ నాయుడు యువమోర్చా జిల్లా నాయకులు జై భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రామాపురం యువత టీడీపీలో చేరిక

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాపీలేరు నియోజకవర్గం నగిరిపల్లెలోగుఱ్ఱంకొండ మండలం తరిగొండ రామాపురం చెందిన 50మందికి పైగా యువత తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి యువతకు సాదరంగా ఆహ్వానించారు.ఆయన మాట్లాడుతూ ఈ నెల24న పీలేరులో జరిగే "రా..కదలిరా.."పేరుతో జరగనున్న చంద్రబాబు బహిరంగ సభకు యువత ద్విచక్ర వాహనాల్లో తరలిరావాలని అన్నారు. యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలు, ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికోసం వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆనంద,ప్రభాకర, రమణ గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.



# సీఎం, ప్రజల ఆశీస్సులు తనకు ఎప్పుడూ ఉంటాయి

**-ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సీఎం, ప్రజల ఆశీస్సులు తనకు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విజయకుమార్ సర్కిల్ నందు విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొల్లవరం దగ్గర నుండి మునిసిపల్ స్కూల్ వద్ద వరకు మంచి నీటి సదుపాయం కొరకు సమయం తీసుకొని పైపు లైన్ పనులను అదనపు రుణాలతో పద్ధతి ప్రకారం పైప్ లైన్ పనులు పూర్తి చేశామని వివరించారు. బొల్లవరం దగ్గర నుండి రాజీవ్ సర్కిల్ వద్ద వరకు రోడ్లు శుభ్రం చేశామని, గ్యాంగ్ వర్కర్ ల ద్వారా ప్రతివారం ఇలా వీధులు అన్ని శుభ్రం చేస్తామని స్పష్టం చేశారు. ప్రత్యర్థుల విమర్శలు ఎన్ని చేసినా తాను అభివృద్ధి వైపే దృష్టి సారిస్తానని తెలిపారు. బుశెట్టి రాము అంగడి పై ఇన్కమ్ టాక్స్ దాడిచేస్తే, ఆదాడితానే చేయించానని అనడం విడ్డూరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం తనిఖీలు నిర్వహిస్తున్నారని, ఘటన జరిగిన తరువాత స్పందించిన ఏకైక ఎమ్మెల్యే తానే అని తెలిపారు. ఎగ్జిబిషన్‌లో దోశ 2 రూపాయలు పెంచినా ప్రతిపక్ష నాయకులు దానికి తానే కారణం అనడం హాస్యాస్పదమన్నారు. ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యక్రమాలు తానే నిర్వహిస్తున్నానని అంటున్నారని, తనను అవినీతిపరుడు, ఆశావహుడు అన్నారని, కానీ ఎమ్మెల్యేగా తనకు గౌరవం ఇచ్చింది ప్రజలే అని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కమిషనర్ వెంకట రమణయ్య, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**(మొదటి పేజీ తరువాయి)**జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ "నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు" కింద జిల్లాలో 23433 మందికి 2,53,53,229 రూపాయల వడ్డీ రీయింబర్స్మెంట్ అందించడం జరిగిందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. జిల్లాలో ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే 35 వేల రూపాయల రుణం తీసుకుని ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించిన వడ్డీ రీయింబర్స్మెంట్ ను లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్‌డి ఏపిడి సత్యనారాయణ, చేతులమీదుగా 23433 మంది లబ్ధిదారులకు 2,53,53,229 రూపాయల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

## ప్రభుత్వ సాయం అభినందనీయం

**(మొదటి పేజీ తరువాయి)**లబ్ధిదారులకు మంజూరైన రూ.3,33,18,590 ల మొదటి దశ రుణ రాయితీ మొత్తాన్ని.. మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ అతిథులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. ఇళ్లు లేని పేదింటి మహిళలకు వారి సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం చేపడుతున్న విధానాలు అభినందనీయం అన్నారు. 'నవరత్నాలు%--%పేదలందరికీ ఇళ్లు' పథకం కింద వైఎస్ఆర్ జిల్లాలో రికార్డు స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం నివేశన స్థలాలను పంపిణీ చేయడంతో పాటు ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు..జిల్లా వ్యాప్తంగా 1,00,128 ఇళ్ల నిర్మాణం చేపడుతుండగా, ఇప్పటికే 30,801 ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించి గృహ ప్రవేశాలు కూడా చేయడం జరిగిందన్నారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. కాగా, ఇప్పటి వరకు రూ.35 వేలు చొప్పున 77,147 మంది ఎస్.హెచ్.జి. హౌసింగ్ లబ్ధిదారులకు బ్యాంకు రుణాలను మొత్తం రూ.271.79 కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతకుముందు.. కడప నగరానికి చెందిన వాహిదా ఖనమ్.. తన మనో భావాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విసి ద్వారా క్రింది విధంగా వివరించింది."జగనన్నా మీకు ధన్యవాదాలు. మీరు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు.. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయి. 10 ఏళ్లుగా బడుగు ఇళ్లలో ఉంటూ బాడుగలు కట్టుకోలేక చాలా ఇబ్బందులు పడ్డాం. మీ ప్రభుత్వం వచ్చాక.. సొంతింటి కల సాకారం అయింది. ఇప్పటి వరకు రేషన్ కార్డు లేని మాకు మీరూ అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ ద్వారా కొత్త రేషన్ కార్డు అందింది. దాదాపు రూ.10 లక్షల ఆస్తిని నా సొంతం చేసిన.మీ ఋణంనెల తీర్చుకోవాలో తెలీదంలేదు. కొప్పర్తి లే అవుట్ లో రెండు లక్షల విలువ కూడా చేయని స్థలానికి.. అపారమైన విలువ వచ్చేలా.. ఊరిని నిర్మించారు. గతంలో ఎక్కడో వెళ్లి క్యూలో నిలుచుని మా అత్తగారు పెన్షన్ కోసం.కాపలా కాసేవారు. ఇప్పుడు నెల మొదటి రోజే.. వలంటీర్లు ఉదయాన్నే ఇంటివద్దకే వచ్చి పెన్షన్ డబ్బులు అందిస్తున్నారు. మీమపుణ్యమా అని సంకేమ పథకాలన్నీ ఇళ్లముంగిళ్లకే అందుతున్నాయి. మరో పది కాలాలపాటు మీరేమాకు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానని.. ఆమె తన మనోభావాన్ని వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో హౌసింగ్, డిఆర్‌డీఏ, మెప్మా పిడీలు కృష్ణయ్య, ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గేటు వసూలు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వ వేలంపాట కూరగాయల మార్కెట్ కు సంబంధించి 42 లక్షల 97000 పెట్టగా మహదేవ నాయుడు 43 లక్షల 5000 రూపాయలు పాడి కూరగాయల మార్కెట్ ను దక్కించుకున్నారు. లారీ లకు సంబంధించి 36 లక్షల 3000 ప్రభుత్వం వేలం పాట వేగా ఎవరు పాడేవారు లేక వాయిదా వేశారు. జంతువు ఉదశాలకు సంబంధించి ప్రభుత్వ వేలం మూడు లక్షల ఇరవై నాలుగు వేలు పెట్టగా మూడు లక్షల 56,000 కు చిన్నరాయుడు వేలంపాటి జంతువుల శాల మార్కెట్ను దక్కించుకున్నారు. వేలం పాడినవారు మొత్తానికి 18% జీఎస్టి కలిపి చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గేటు వసూలు చేయాలని, ఎవరైనా గేటు ఎక్కువగా వసూలు చేసినారని ఫిర్యాదులు వస్తే వారి సంబంధించిన సవాళ్లను రద్దు చేసి, వేరే వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. జంతువుల పాఠశాలకు సంబంధించి రాఘవేంద్ర థియేటర్ సమీపంలో మటన్ మార్కెట్ రూములను ఏర్పాటు చేస్తున్నామని అవి ప్రారంభించిన వెంటనే మంచాలపై పెట్టుకునే మటన్ వ్యాపారస్తులు పట్టణంలో ఎక్కడే గాని పెట్టవద్దని వారికి సూచించారు. పట్టణంలో ఎవరైనా రూములు అద్దెకు తీసుకొని అక్కడ పెట్టుకోవాలని అలాంటి వారికి పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గంపల లో అమ్ముకునే వారిని పీడించి డబ్బులు వసూలు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వేలం పాట దారులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చెనాయుడుని కలిసిన దువ్వూరి నరసింహచారి

**-రాయచోటి అసెంబ్లీ టిడిపి టికెట్ రేసులో బిసి దువ్వూరి నరసింహచారి**

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ని కలిసిన రాయచోటి దువ్వూరి నరసిహ్మాచారి, ఇడగోట్టు నాగేశ్వరరావు గురువారం విజయవాడలో అచ్చెన్నాయుడు నివాసం లో కలిసి బిసి లకు రాయచోటి ఎం ఎల్‌ఏ టికెట్ కేటాయించాలని కోరారు.ఇంతవరకు రాయచోటి ఎమ్మెల్యే టికెట్ ఇంతవరకు ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించలేదని తప్పనిసగా ఇంత ఈసారి బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు రాయచోటి పట్టణంలో బీసీలు మైనార్టీలు ఎస్సీలు ఎస్టీలు దాదాపుగా 90%ఉన్నట్లు తేలిందని ఇంతవరకు ఎవరికైనా టికెట్ కేటాయించక పోవడం అన్ని పార్టీలు మోసపూరితంగా వివరిస్తున్నాయి అన్నారు మమ్ములను ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి తప్ప రాజకీయ నాయకులుగా ఎదగనీయకుండా తొక్కి పెడుతున్నారని వాపోయారు నేటి సమాజంలో అన్నికులాలవారికి సమానంగా రాజకీయంలో కూడా అభ్యున్నత సాగించేలా అన్ని రాజకీయపార్టీలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆలోచించాలని కోరుచున్నాము అన్నారు. బీసీలు పార్టీ అని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ బీసీలకు సముచిత స్థానం కల్పిస్తాదని



అచ్చెనాయుడు తెలియజేశారు.





## రామాలయ భూముల ఆక్రమణ

**- గ్రామ రహదారికి అడ్డంగా ముళ్ళకంప ఏర్పాటు**

**వీరబల్లి మేజర్ న్యూస్:** గ్రామంలో వెలసియున్న రామాలయానికి చుట్టూ ఉన్న భూములకు ఆక్రమణదారులు కంచవేసి ఆక్రమించేందుకు దురాక్రమం చేసిన సంఘటన మట్లి గ్రామంలో చోటుచేసుకుంది. పత్తిరాజుగారిపల్లె గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత 14 సంవత్సరాల క్రితం మట్లి గ్రామం పత్తి రాజుగారు పల్లెకు చెందిన చంద్రశేఖర్ రాజు గ్రామంలో రామాలయం ఏర్పాటుకు 12.50 సెంట్ల భూమిని విరాళంగా అందజేశారు. కానీ ఆయన కుటుంబ సభ్యులు రామాలయం చుట్టుపక్కల కంచవేసి ఆక్రమించేందుకు పూనుకున్నారు. కానీ కంచెను గుర్తుతెలియని వాళ్ళు కూల్చివేశారు. దీనికి ప్రతిగా వారు రాత్రికి రాత్రే గ్రామ రహదారికి అడ్డంగా ముళ్ళకంప ఏర్పాటుచేశారు. గ్రామస్తులందరూ ఏకమై ఆ ముళ్ళకంపను తొలగించి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ తీసుకోలేదని వారు వాపోయారు. దీంతో వారు జిల్లా ఎస్పీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేస్తామని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు.

## ఢిల్లీలో బీఎస్పీ ప్రముఖులను కలిసిన బందెల గౌతమ్ కుమార్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ కుమారి మాయావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు.అలాగే బీఎస్పీ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్,అంధ్రప్రదేశ్ సెంట్రల్ కోఆర్డినేటర్ ఎం.బాలయ్యను గురువారం కలుసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ పరిస్థితిపై వివరాలను తెలుసుకొని, రాబోవు ఎలక్షన్లలో ఫలితాల కోసం పని చేయాలని మాయావతి ఆదేశించారన్నారు.అతి త్వరలో మాయావతి ఏపీకి రానున్నట్లు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మరియు బహుజనులు సన్నద్ధమవ్వాలని కోరారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే జారీ చేయాలి




**రాయచోటి, మేజర్ న్యూస్:** త్వరలో నిర్వహించ నున్న డీఎస్సీలో ఉర్దూ మీడియం ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ (రూట ఏపి) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శీ ముహమ్మద్? అయ్యుబ్ డిమాండ్ చేశారు.గురువారం సంఘ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు.గత ఐదు సంవత్సరాలుగా సరిపడ ఉపాధ్యాయులులేక ఉర్దూమీడియం విద్యార్థులుఎంతో నష్ట పోయారని, ఉపాధ్యాయులు లేకుంటే ఉర్దూ పాఠశాలలు మూతపడతాయని, రాబోయే డీఎస్సీలో ఖాళీలన్నింటిని భర్తీచేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వేల సంఖ్య లో అభ్యర్థులు ఉర్దూ మీడియం డీఈడీ,బి ఈడీ,పూర్తిచేసి డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారనీ, వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ జారిచేసి టీచర్ల ఖాళీలన్నింటిని భర్తీచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు టీచర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం, మ్యూజియంను సందర్శించిన కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** శుక్రవారం విజయవాడలోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సుమారుగా 206 అడుగుల ఎత్తు కలిగిన రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమ వుతున్న నేపథ్యంలో,గురువారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, మ్యూజి యాన్ని ప్రభుత్వ విప్, శాసన సభ్యులు కొర ముట్ల శ్రీనివాసులు సందర్శించారు.ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ, అలాగే వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రారంభోత్సవానికి తరలి వెళ్ళారు.

# ఇచ్చిన మాట మేరకు డ్వాక్రా సంఘాల రుణమాఫీ



**-మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్**

**పులివెందుల మేజర్ న్యూస్:** డ్వాక్రా సంఘాలకు పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీ మేరకు రుణ మొత్తాల మాఫీకి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం 16వ వార్డు లో ని డ్వాక్రా మహిళ లకు చివరి విడత రుణ మాఫీ గురుంచి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, జె.సి. ఎస్ ఇంచార్జి చంద్రమౌళి పొదుపు సంఘాల ఆర్పి లతో పొదుపు సంఘాల లబ్ధిదారులకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు అడుగులు వేసే చర్యల్లో భాగంగా అక్కచెల్లెమ్మలను ఆదుకునేందుకు జగనన్న ప్రభుత్వం చేపట్టినటువంటి బృహత్తర కార్యక్రమం డ్వాక్రా రుణమాఫీ అని ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ విడతల వారీగా మహిళలకు ఇచ్చినటువంటి హామీ మేరకు నాలుగో విడత రుణమాఫీ కి సంబంధించి మహిళలకు పొదుపు సంఘాల ఖాతాలో జమ చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మధు, మోట రాజ, శ్రీరంజన్, ఆర్. పి అరుణమ్మ, స్వాతి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మంత్రాల పేరుతో మోసం..

**-ఓ బాధితుడి ఆవేద**




**పులివెందుల మేజర్ న్యూస్:** నన్ను చేతబడి పేరిట మోసం చేశారు. దీంతో 9 ఏళ్లుగా నరకయాతన అనుభవిస్తున్నా. దయచేసి ఎవరు మంత్రగాళ్ళ మాటలు నమ్మొద్దు అంటూ ఓ బాధితుడి ఆవేదన ఇది. వివరాల్లోకి వెళితే... పులివెందుల మండలం నల్లగొండ వారిపల్లెకు చెందిన లింగమూర్తి గురువారం పులివెందుల పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ తనకు ఎవరో చేతబడి చేయించినట్లు అనుమానం ఉందన్నారు.2015 జనవరి 9వ తేదీ రాత్రి భూమి కపించినట్లు పెద్ద శబ్దము వినబడు తుందన్నారు. ఈ శబ్దము తనకు తప్ప మరి ఎవరికి వినిపించదన్నారు. నెలరోజుల్లో 16 రోజులు నిద్రపో యేటట్టుగా నాకు చేతబడి చేపించారన్నారు.చాలాసార్లు మతిస్థిమితం కోల్పోయి అడవుల్లో ఉండాల్సి వచ్చిందన్నారు. ఇవి తనకుమాత్రమే కనిపిస్తాయని మిగిలినఎవరికి కనిపించవన్నారు. మంత్రగాళ్లు చేసిన మోసాలకు నేను కుటుంబ సభ్యులకు దూరమయ్యానని బాధపడుతున్నట్లు లింగమూర్తి వెల్లడించారు.అన్నమయ్య జిల్లా మదనపల్లి సమీపంలో మునుగోనిపల్లె సమీపంలో గల వేపమాను దగ్గర మంత్రగాళ్లు ఉన్నారన్నారు. మంత్రగాళ్లు కొన్ని ఫోన్ నెంబర్లు ఇచ్చారని అయితే అవి ఎప్పుడూ పనిచేయవని ఆయన వాపోయారు.

## టిడిపి కండువాను స్వీకరించిన వైసీపీ నేత ముక్కా



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజక వర్గం ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లికి చెందిన వైసిపి నేత, పారి శ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి, టిడిపి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా గురువారం విజయవాడలోని తెదెపా అధినేత చంద్రబాబు సమక్షంలో టిడిపి కండువా స్వీకరిం చారు. చంద్రబాబు నాయుడు రూపానందరెడ్డికి, ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు అనుచరగణంతో మంగళగిరి టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు.ఆయనతో పాటు తెలుగు దేశం నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, అనుచరులు కూడా వెంట మంగళగిరి చేరారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి విశ్వనాథ నాయుడు, విశ్వేశ్వర నాయుడు, సయ్యద్ మెహతా బేగం, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్

**- మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గం ఇంఛార్జ్ దొమ్మలపాటి రమేష్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మాజీ ఎమ్మెల్యే, మదనపల్లె నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్ దొమ్మలపాటి రమేష్ పేర్కొన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఎన్టీఆర్ సర్కిల్,బెంగళూరు బస్టాండ్ సర్కిల్,బర్మా వీధి సాయిబాబా గుడి,సిటిఎం, సిటిఎం క్రాస్ రోడ్డు తదితర ప్రాంతాలలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ పేదవర్గాలకి పట్టెడు కూడు,గూడు,గుడ్డ కల్పించాలనే మహాసంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన వ్యవస్థాపక అధ్యక్షులు, సంక్షేమ పథకాల రూపకర్త,దళిత గిరిజన బడుగు బలహీనవర్గాల రాజకీయ పెన్నిధి స్వర్గీయ ఎన్టిఆర్ అని కొనియాడారు.అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,జనసేన నాయకుడు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడుఎన్టీఆర్ అని,ఆయన ఆశయాలకు అనుగుణంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు,ఆయన తనయుడు నారా లోకేష్ పార్టీని ముందుకు నడిపిస్తున్నారని కితాబునిచ్చారు.ఇందులో భాగంగా జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం**

- టిడిపి బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ఎం.నాగయ్య పిలుపు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని టిడిపి బిసి సెల్ మదనపల్లి నియోజక వర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య అయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గురువారం స్థానిక ఎన్టిఆర్ సర్కిల్ నందు జరిగిన కార్యక్రమంలో నాగయ్య మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తెలుగు వారికి గుర్తింపు తెచ్చి,వారి ఆత్మగౌరవాన్ని పెంచిన నటుడు,రాజకీయ నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు.సీనియర్ ఎన్టిఆర్ అభిమానులు ఇప్పటికి ఆ మహానటుడిని గుర్తు చేసు కుంటున్నారని, 1923 మే 23న కృష్ణా జిల్లాలోని నిమ్మకూరు గ్రామంలో చిన్న వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన 320కి పైగా చిత్రాల్లో నటించారన్నారు.1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాలలో రాష్ట్రం నాలుగు వైపులా పర్యటించి ప్రజాభి మానంతో ఎన్నికల పోరాటంలో అఖండ విజయం సాధించి రాజకీయ ప్రభంజనం సృష్టించారని గుర్తు చేశారు.నాలుగుసార్లు ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించారని, తెలుగు భాషాభివృద్ధికి తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించారని కొనియాడారు.అయన



ఆశయాల స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చే వరకు,చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసి అసెంబ్లీకి పంపే దాకా తాము ముందుండి పోరాడతామన్నారు.ఈ కార్యక్రమంలో రామ్మోహన్, చెంద్రాయుడు,చుక్కా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్**

**- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ కితాబునిచ్చారు.స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ 1982వ సంవత్సరంలో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఏడాదిలోపే పార్టీని అత్యధిక స్థానాల్లో అధికారంలోకి తీసుకొచ్చి ప్రభంజనం సృష్టించారన్నారు. అనంతరం ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో సరికొత్త ఒరవడిని సృష్టించాయన్నారు.ఆయన మరణానంతరం పార్టీ బాధ్యతలను చంద్రబాబు భుజస్కందాలపై వేసుకొని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. దేశచరిత్రలో తెలుగుదేశం పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జోళపాలెం భవాని ప్రసాద్,నాయకులు గంగారపు నవీన్ చౌదరి,బాలప్పగారి రమణ,పఠాన్ ఖాదర్ ఖాన్,సోమశేఖర్ నాయుడు,విజయమ్మ,గండికోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**స్వర్గీయ నందమూరి తారకరామారావు ఓ కారణజన్ముడు**

**- కొనియాడిన తెలుగుదేశం పార్టీ నాయకులు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు కారణజన్ముడని టిడిపి నాయకులు కొనియాడారు.మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం నాయకులు షాజహాన్ బాషా ఆదేశాలమేరకు గురువారం మదనపల్లి పట్టణం, బెంగళూరు బస్టాండులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు నాయకులు, కార్యకర్తలు కలిసి స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. పార్టీని స్థాపించి ఏడాది కాలంలోని అత్యధిక స్థానాల్లో విజయం సాధించి తన సత్తా ఏమిటో నిరూపించారన్నారు. అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు,ఆయన తనయుడు నారా లోకేష్ నిర్విరామ కృషి చేస్తున్నారని వెల్లడించారు.అనంతరం ఎన్టీఆర్ అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కట్టా దొరస్వామి నాయుడు,బాలు స్వామి,నవీన్ చౌదరి,గంగారపు గౌతమ్ రెడ్డి,నాగూర్ వలి,రఘుపతి నాయుడు,గిరీష్,సంగం హరి,రెడ్డి బూ,హసీనా,కృష్ణప్ప,జయ,శ్రీరామ్ వినోద్, వేమయ్య,అక్కులప్ప,పూలకుంట్ల హరిబాబు,ప్రసాద్,రెడ్డి రాయల్,రసూల్,చలపతి,నరి,రాజు,శివ నాయక్,మోహన, అనిల్, మంజునాథ్, బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లిలో...



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** తెలుగు జాతి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని తెదేపా రాయచోటి నియోజకవర్గ బాధ్యుడు ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకను లక్కిరెడ్డిపల్లిలోని ఆయన స్వగృహంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఆంధ్రుల ఆత్మవిశ్వాసాన్ని భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలకు చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగువారి గుండెల్లో ఎప్పటికీ పదిలంగా ఉంటారని, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని, మహిళలకు ఆస్తి హక్కుల వాటాను తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని అర్.రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికులు ఇలా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెంద్రాయుడు,రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, మన్సూర్, గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమండ్యంలో....

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలకేంద్రంలోని బస్టాండు కూడలిలో గురువారం మండల కన్వీనర్ జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 28 వర్ధంతి సందర్భంగా నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. రామారావు గొప్పతనం గుర్తు చేసుకున్నారు. అమర్ రహే ఎన్టీఆర్ అని నినాదాలు చేశారు. నివాళులు అర్పించిన తర్వాత స్థానిక ప్రథమ చికిత్స కేంద్రం నందు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ప్రెసిడెంట్ వెంకటరమణ ఉపాధ్యక్షులు నారా శ్రీనివాసులు, తెలుగు యుత అధ్యక్షులు గంగాధర్ రైతు సంగం అధ్యక్షులు తుమ్మల మహేష్, ఐటీడీపి అధ్యక్షులు రెడ్డి శేఖర్ యాదవ్ ప్రచార కార్యదర్శి సాంబ యూనిట్ ఇంచార్జ ప్రదీప్,గ్రామ అధ్యక్షులు చిన్ని రెడ్డి బాషా, పెద్దన్న భరత్ రఫీ ఆసిమ్ , లక్ష్మీనారాయణ, చలపతి, తిమయ్య పూలశేటి సుబ్బయ్య, పవన్ కుమార్ యాదవ్ హరినాధరెడ్డి చంద్రప్ప, లక్ష్మీనారాయణ, భాస్కర్, తులసిదర్ నాయుడు, గడ్డం రమేష్, మహమ్మద్ భాష, బోడెం గంగాధర్, సాంబ, రామాంజులు, బబ్జాన్, సూరి నాసర్ వల్లి, శంకర, రెడ్డిప్ప,జనసేన పార్టీ ప్రెసిడెంట్ శంకర జనసేన మండల కార్యదర్శి జింకల రామ్మూర్తి ఉపాధ్యక్షులు జనసేన రెడ్డప్ప నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## తంబళ్లపల్లెలో...



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రంలోని హరిత సర్కిల్లో గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ప్రపంచంలోని తెలుగుజాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా చేసిన సేవలు కొనియాడుతూ ఆయన అడుగుజాడలే పరమావధిగా నేడు చంద్రబాబు నాయుడు తెలుగుజాతి ఖ్యాతికోసం కృషిచేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో వందలాది మంది రోగులకు రొట్టెలు, పాలు,పండ్లు, పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిద్ధమ్మ, బేరి శ్రీనివాసులు, తెలుగు యువత గంగరాజు, కృష్ణమూర్తి నాయుడు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, సోమశేఖర్, నరసింహులు, చలపతి నాయుడు, తాతిరెడ్డి, గోపి దిన్ని సుధాకర్, కొట్టాల రెడ్డి సాబ్, నారాయణ, కోటకొండ గురుమూర్తి, మాజీ మల్లయ్య కొండ చైర్మన్ గంగుల్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, కన్నెమడుగు సోము, జనసేన నాయకులు నరేందర్ రెడ్డి, మురళి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీలేరులో....

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాపీలేరు దొడ్డిపల్లి పంచాయతీ కొత్తపేటలోని శ్రీలక్ష్మీ వృధాశ్రమంలో లక్ష్మీపురంకు చెందిన జెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు 28వ వర్ధంతిని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వృధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ మహానటుడుడిగా ప్రజనాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన శకపురుషుడు ఎన్టీఆర్ ప్రజాహిత పాలనకు సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహానియుని స్మృతికి నివాళులు, రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు మహిళలకు ఆస్తి హక్కు బీసీలకు రిజర్వేషన్లు రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమాజ స్థాపనకు బాటలువేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పురం రామమూర్తి, సౌకత్‌అలీ, నగరిమడుగు సుభాష్, ఖాదర్, ఎన్టీఆర్ నఫీస్,ఆశ్రమ నిర్వహకురాలు శ్రీమతి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం



**అబ్బవరంలో**
**రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్**

**రాయచోటి, మేజర్ న్యూస్:** సినీ,రాజకీయ రంగాలలో చెరగని ముద్ర వేసిన అగ్ర కథానాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్ అన్నారు. గురువారం ఎన్టీఆర్ జయంతి సందర్బంగా రాయచోటి మండల, గ్రామపంచాయతీ అబ్బవం మెయిన్ రోడ్డు సర్కిల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలువేసిఘనంగానివాళులు అర్పించారు. మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకపాలనను పారదో లుటకు మమనమంత సైనికుల్లాగ పనిచేసి ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈనెల 19 కమలాపురంలో జరిగే టిడిపి జాతీయఅధ్యక్షుడు మాజీముఖ్యమంత్రి చంద్ర బాబు మహాసభ, రా..కదిలి రా..! కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పార్లమెంటు ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ అబ్బవరం గ్రామ సర్పంచ్ రవీంద్రనాయు డు, టిడిపి సీనియర్ నాయకుడు బాలకృష్ణ నాయకుడు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

**- చంద్రబాబు మహాసభను విజయవంతం చేయండి**
**- మాజీ కార్పోరేషన్ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్**



**వేంపల్లె మేజర్ న్యూస్:** టిడిపి వ్యవస్థాపకులు, తెలుగు చలనచిత్ర పరిశ్రమ ధృవతార, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన 28వ వర్ధంతిని పురస్కరించుకుని మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ నట ప్రస్థానం నుంచి మొదలుకొని తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. చిత్ర పరిశ్రమలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా ఒక వెలుగు వెలగారని, అలాగే టిడిపి స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అంతేకాకుండా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కడప జిల్లాలోని కమలాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైకాపా పాలన అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక పాలనను చరమ గీతం పాడేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలను కోరారు. వచ్చేది తెలుగు దేశం ప్రభుత్వమేనని, రాష్ట్ర అభివృద్ధి, ప్రగతి చంద్రబాబు తోనే సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, పట్టణాధ్యక్షుడు ఆర్ వి రమేష్, సీనియర్ నేతలు పాపిరెడ్డి, కృష్ణారెడ్డి, పివి రమణ, ఎన్ఎస్ దర్బార్, తిప్పారెడ్డి, నాగ భూషణం, అల్లాబకష్, షరీఫ్, శేఖర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వలి, లాడెన్, వెంకటేష్, సుధాకర్‌రెడ్డి,అమానుల్లా,బాబు, సంటెన్న, సుబ్బరాయుడు, శేఖర్ తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

**పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో**
**ఎమ్మెల్సీ బీటెక్ రవి**

**పులివెందుల మేజర్ న్యూస్ :** బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్. సంక్షేమ రాజ్యాన్ని తీసుకువచ్చి, వినూత్న సేవా సంస్కృతిని రాజకీయాల్లోకి తెచ్చారు. సామాన్యుడు, అసామాన్యుడిగా ఎదిగి చరిత్ర సృష్టించారు.ఎన్టీఆర్ 28వ వర్థంతి కార్యక్రమాన్ని పులివెందుల పార్టీ కార్యాలయంలో బీటక్ రవి ,పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వాటిలో భాగంగా ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



బి.టెక్‌రవి ,మాట్లాడుతూ ‘బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్. సంక్షేమ రాజ్యాన్ని తీసుకువచ్చి, వినూత్న సేవా సంస్కృతిని రాజకీయాల్లోకి తెచ్చారు. సామాన్యుడు, అసామాన్యుడిగా ఎదిగి చరిత్ర సృష్టించారు. ఆయన చరిత్ర చెరిపేద్దామన్నా చెరిగిపోదు. పేరు తొలగించినా జనం మనస్సులో, మదిలో నుంచి ఆయన రూపును తుడిపివేయలేరు. తెలుగు జాతి గుండె చప్పుడు ఎన్టీఆర్. తెలుగుజాతి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిన సందర్భంలో నందమూరి చేసిన సింహ గర్జన యావత్ దేశాన్నే ఉలిక్కిపడేలా చేసింది..’ అని మన్నవ స్పష్టం చేశారు.ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదం తెలుగు జాతి గుండెల్లో జాతీయగీతంలా మారుమోగిందనీ.. ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించాలని బి.టెక్ రవి అభిప్రాయపడ్డారు. సామాన్య రైతు కుటు ంబంలో జన్మించి సినీ వినీలాకాశంలో ధ్రువతారగా వెలుగొందారని ఆయన గుర్తుకు చేశారు. తన నటనా కౌశలంతో 300కు పైగా చిత్రాల్లో నటించి దేశ వ్యాప్తంగా ప్రజల మనసులను కొల్లగొట్టారనీ.. రాముడు, కృష్ణుడంటే ఎన్టీఆర్ రూపే గుర్తుకువస్తుందని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో కమలాపురంలో 19 న చంద్రబాబు బాబు సభ కోసం పార్టీ నియమించిన నియోజకవర్గ పరిశీలకులు యమ్. సుబ్బారెడ్డి డోన్ ఇంచార్జ్, నియోజక వర్గములో అన్ని మండలాలకు పార్టీ నియమించిన బుగ్గయ్య చౌదరి గారు, నెట్టెం వెంకటేష్ , దేవర్ల మురళి ,కురవశివబా,పనిరాజుగుప్త,యస్.సబిత, ఆదినారాయణ,డి. శ్రీనివాస మూర్తి పులివెందుల నియోజకవర్గ అన్ని మండలాల కన్వీనర్లు, అనుబంధ కమిటీ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనటం జరిగింది...

**అసలైన తెలుగుబిడ్డ ఎన్టీఆర్ : డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగు భాష సంస్కృతుల పునరుద్ధరణ, అభివృద్ధి కోసం కృషి చేసిన అసలైన తెలుగుబిడ్డ దివంగత ఎన్టీఆర్ అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో తులసిరెడ్డి దంపతులు ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి కూడు, గూడు, గుడ్డ అందించడమే నిజమైన ప్రజాస్వామ్యం అని ప్రవచించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. తెలుగుగంగ,గాలేరునగరి,హంద్రీనీవాసాగునీటి ప్రాజెక్టులుఎన్టీఆర్‌మానస పుత్రికలని, ఈ ప్రాజెక్టుల్లో సింహాభాగం కాంగ్రెస్ పాలనలో జరిగిందన్నారు. అయితే జగన్ పాలనలో నిధులు లేక ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయని ఆవేదన చెందారు.ఎన్టీఆర్‌జీవితచరిత్రసమాజానికిస్ఫూర్తిదా య కం, ఆదర్శనీయం,అనుసరనీయం అని తులసిరెడ్డి అన్నారు.



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** మహానటుడు,తెలుగు ప్రజల గుండెచప్పుడు,దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని జమ్మలమడుగు గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థి భూపేష్ రెడ్డి నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మాజీఎమ్మెల్సీశివనాథ్‌రెడ్డి,తెలుగుదేశం పార్టీ పరిశీలకులు రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘన నివాళులర్పించిన రాజంపేట**
**టిడిపి కుటుంబ సభ్యులు**



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజి ముఖ్యమంత్రి నవరస నటరత్న నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాలమేరకు గురువారం నాడు రాజంపేట పట్టణంలోని బైపాస్ రోడ్డు నందు గల ఎన్.టి.రామారావు విగ్రహానికి రాజంపేట పట్టణ, మండల టిడిపి కుటుంబ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు కలసి పాలాభిషేకం చేసి, గజమాలలు వేసి ఘణ నివాళులర్పించారు.అనంతరం రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.లిఅలాగే ఉదయం 11 గంటల నుండి యన్ టి .రామారావు గారి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు తరిగోపుల సంజీవరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సన్నపనేని బాపనాయ్య నాయుడు, పొందూరి కొండయ్య నాయుడు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, దియ్యల వెంకటరమణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.అర్ అనసూయ దేవి, జిల్లా మాజీ అధ్యక్షుడు పత్తిపాటి కుసుమ కుమారి, మేడికొండ రవి, ఇడిమడకల కుమార్, మాజీ కౌన్సిలర్లు గుగిళ్ళ చంద్రమౌళి, మనుబోలు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబూబకర్, మండల ప్రధాన కార్యదర్శి చెప్పలి కేశవ, క్లస్టర్ ఇంచార్జీలు కొల్లి రెడ్డయ్య నాయుడు, మిరియాల నాగజ్యోతి, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రేవూరి నరసింహ, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, యూనిట్ ఇంచార్జీలు దగ్గుపాటి వెంకటేశ్వర్లు, రామ్ గోవిందరాజు, జనార్ధన్ రాజు, విజయరామరాజు, మల్లెల సురేంద్ర, టెక్నో మల్లికార్జున నాయుడు, దగ్గుపాటి రవి, తేజాల ఆనంద్, చేరి బాలాజీ, నీలి చంగారావు, పత్తిపాటి రవి,నీలిరవీంద్ర, ఓబిలి మల్లికార్జున రెడ్డి, లక్ష్మినరసరాజు, వెంకట రాజు, రాజేంద్ర, సురేష్ ఇంకా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణం లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి అభ్యర్థి బొజ్జ రోషన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగు భాషకు ,తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహా



నీయుడు అన్నారు. తెలుగువారి ఉనికిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్పనాయకుడు అని కొనియాడారు. ఆయన నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశరన్నారు. ఆయన తెలుగు తమిళ కన్నడ భాషలలో దాదాపు 400 పైగా చిత్రాలలో నటించారన్నారు. సినిమాలలో ఏ పాత్రకైనా ఆయన నటన అమోఘం అన్నారు. ఆయన రాజకీయ ప్రవేశం సొంతంగా పార్టీ పెట్టి అతి తక్కువ కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1983 జనవరి 9వ తేదీన ముఖ్యమంత్రి అయ్యారని, అలాగే ఆయన పాలనలో ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేసారన్నారు పారదర్శకత, నీతి ,నిజాయితీకి మారుపేరుగా నిలిచారన్నారు. ఆయన పాలనలో బీసీలకు పెద్దపీట వేశారన్నారు. ఆయన సాధించిన విజయాలు, ఆయన చేసిన మేలును తెలుగు ప్రజలు ఇప్పటికీ మరవలేకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వముల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ సుబ్బారావు, లేత్ మిషన్ షరీఫ్, సీతా వెంకటసుబ్బయ్య, చెన్న రాయుడు, ఇమామ్ హుస్సేన్, సెట్టెం ప్రతాప్ , టిడిపి పట్టణ అధ్యక్షుడు మస్తాన్, మండల తెలుగు యువత అధ్యక్షుడు సీతా బాలాజీ ,కరిముల్లా, మొగల్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్‌కు ఘన నివాళిలర్పించిన మన్నూరు అక్బర్**

**చెన్నూరు మేజర్ న్యూస్**: నందమూరి తారక రామారావు వర్ధింతి పురస్కరించుకొని కడప ఎన్టీఆర్ సర్కిల్ ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలతో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ నివాళులర్పించారు.ఈ సందర్బంగా మన్నూరు అక్బర్ మాట్లాడుతూ 28 సంవత్సరాలు తెలుగు ప్రజలను వదిలి పోయినప్పటికి ప్రజలు గుర్తు పెట్టుకొని ప్రతి సంవత్సరము నివాళులర్పిస్తున్నారంటే ప్రజల మనసులో ఆయన మీద ఉన్న అభిమానమే కారణమని ఆయన కూడా ప్రజలకు అంతే చిత్తశుద్ధితో సేవలందించారన్నారు. ఎన్టీఆర్ అంటే తెలుగు తనం,ఎన్టీఆర్ అంటే ఆత్మవిశ్వాసము,ఎన్టీఆర్ అంటే పెదప్రజలకు అందించిన సంక్షేమము,అభివృద్ధని కొనియాడారు.బలహీన వర్గాలకు రాజకీయ ప్రాణం పోసిన మహనీయుడు ఎన్టీఆర్‌అని గుర్తుచేశారు. తెలుగు ప్రజలు,తెలుగుదేశం పార్టీ ఉన్నంతకాలము ఎన్టీఆర్‌కి ప్రజల మనసులో ఆయన ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో సజీవంగావుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం,రూపన గుడి హుస్సేన్, బాబయ్య,నాదెండ్ల దస్తగిరి,నజిర్, దస్తగిరి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి నేత ప్రసాద్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు

– పలు సంఘాల మైనార్టీ నాయకులు



టిడిపి మైనార్టీనేతలతో కలిసి నివాళులర్పిస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు

**రాయచోటి, మేజర్ న్యూస్**:టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక గ్రూప్ థియేటర్స్ పక్కన ఉన్న టిడిపి కార్యాలయంలో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు, స్వర్ణకారులు, బంగారు, నగలు సంఘాల మైనార్టీ నాయకులు, టిడిపి శ్రేణులు, కార్యకర్తలు ప్రసాద్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న ప్రసాద్ బాబు తో కలిసి మైనార్టీ నేతలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నేతలు ఇర్షద్ అలీ ఖాన్, హెూటల్ ఫారుక్, బి.ఎం కే.రషీద్, సయ్యద్, ఖాదర్ బాస్, కిషోర్ సెట్ పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని రామలయాలకు పట్టువస్త్రాలు

–బిజెపి ఉపాధ్యక్షులు ఆది నారాయణ రెడ్డి



రామాలయాలకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఆదినారాయణ రెడ్డి

**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్**: అయోధ్య రామయ్య ఈ నెల 22 వతేది సోమవారం అయోధ్యలో శ్రీరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కడప జిల్లాలోని అన్ని రాముల వారి ఆలయాలకు పట్టు వస్త్రాలు,జెండాలు, మొక్కల వితరణ కార్యక్రమాన్ని కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి తొలిగడప దేవుని కడప వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు ఆది నారాయణ రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్ ఆర్ యు సిసి సభ్యులు చదిపిరాల్ల శివ నారాయణ రెడ్డి, బిజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు చదిపిరాళ్ళ రాజేష్ రెడ్డి,బిజెపి జిల్లా ఆధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి,జమ్మలమడుగు. నియోజక వర్గంలోనీ టౌన్ ప్రెసిడెంట్, మైలవరం మండల బిజెపి అధ్యక్షుల నగళ్ళపాటి శ్రీనివాసులు, బిజెపి కౌన్సిలర్ల,సర్పంచ్ లు,నాయకులు పాల్గొన్నారు

# రా కదలిరా భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యండి

పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు కదలి రావాలి



**పులివెందుల మేజర్ న్యూస్ :** కమలాపురంలో జరిగే చంద్ర బాబు నాయుడు రా కదలిరా భారీ బహిరంగ సభను విజయ వంతం చేయండి పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటక్‌రవిటిడిపిశ్రేణులుపిలుపునిచ్చారు.వాటిలో భాగంగా స్థానిక పులివెం దుల టిడిపి కార్యాలయంలోకడపజిల్లాఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ శివాంజనేయులు తొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మిద్దె మురళి మాట్లాడుతూ టిడిపి అధినేతచంద్రబాబు నాయుడు కడప జిల్లాలోని కమలా పురంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభను విజయవంతం చేయాలని మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలోఅలాగే పులివెందుల నియోజకవర్గంలోని అన్నిమండలాలనుండినాయకులుకార్యకర్తలుతెలుగుదేశం పార్టీ అభిమానులు వచ్చివిజయవంతంచేయవల సినదిగా కోరుతున్నాము రాష్ట్ర అభివృద్ధి జిల్లాల అభివృద్ధి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అని అన్నారు కార్యక్రమంలో రామాంజనేయులు ఎస్సీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారిటీ అవగాహన సదస్సుకు హాజరుకండి

– డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌కు బోనాసి జాన్ బాబు ఆహ్వానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జిల్లా క్రిస్టియన్ మైనా రిటీ అవగాహన సదస్సుకు రావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ కు ఆహ్వానించడం జరిగిందని అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ విభాగం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ను రాష్ట్ర క్రిస్టియన్ విభాగం సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ వెంకటరమణ, ఆసాది జిల్లా కార్యదర్శి పాస్టర్ విజయ శేఖర్,పాస్టర్ ధనరాజ్,పాస్టర్ జీవరత్నం, పాస్టర్ ఎలిషా,పాస్టర్ సుధాకర్ రావు,పాస్టర్ దేవదానం, పాస్టర్ దినకరన్,పాస్టర్ వాసు,పాస్టర్ కేజియా శేఖర్లతో కలసి జాన్ బాబు కలుసుకో వడం జరిగి ంది.ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ జిల్లాలో పీలేరు,మదనపల్లెలో జరుగబోవు క్రైస్తవ ఆత్మీయ అవగాహన సదస్సులకు క్రిస్టియన్ మైనారిటీ అవగాహన సదస్సుకు ప్రత్యేకంగా ఆహ్వా నించడం జరిగిందన్నారు.క్రిస్టియన్ మైనారిటీ హక్కులనుపరిరక్షణకుఎల్లవేళలా తాను అందు బాటులోఉంటామనిఅయనచెప్పారన్నారు. క్రైస్తవుల కు ఇక్బాల్ అహ్మద్ ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని చర్చి పాస్టర్లకు ఎలాంటి సహాయం చేయడానికైనా కమిషన్ కట్టుబడి ఉందని చెప్పడం జరిగిందన్నారు.జిల్లాలో క్రైస్తవులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని డాక్టర్‌ఇక్బాల్‌అహ్మద్‌భరోసా ఇచ్చారని చెప్పారు.ఈ సందర్భంగాపాస్టర్లుజిల్లా క్రిస్టియన్ వైయస్సార్‌పార్టీ అనుబంధ విభాగ సభ్యులు ఇక్బాల్ అహ్మద్ ను శాలువ,పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.



# వాహనాల తనిఖీల్లో నగదు స్వాధీనం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఎస్ ఐ మల్లికార్జున్ రెడ్డి గురువారం మల్ల కత్తువ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలలో భాగంగా ఎటువంటి బిల్లులు లేని నగదును ఎస్సై స్వాధీనం చేసుకోవడం జరిగింది. సంబంధించిన వివరాలు: కడప జిల్లా ప్రొద్దుటూరు కు చెందిన బట్టల వ్యాపారి కొండయ్య వద్ద నుండి 269450/- రూపా యలను, వనిపెంటకు చెందిన పెద్ద మస్తాన్ వ్యక్తి వద్ద నుండి 250000 /-రూ.మొత్తం 519450/- రూపాయలను స్వాధీనం చేసు కుని ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు.





చిన్న సింగనపల్లెలో శ్రీ శ్రీ వినాయక కోలాట బృందం

# రేపు చిన్న సింగన పల్లెలో గజ పూజోత్సవం

– గురువు దుత్తలూరు సుభహాన్

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామంలో రేపు అనగా 20వ తేదీన శ్రీ శ్రీ వినాయక మహిళా కోలాటం బృం దంచే కోలాటం గజపూజోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు,గురువు దుత్తలూరు సుబహాన్ తెలిపారు. సుభహాన్ గురువునేర్పిన మహిళల కోలాటం చిన్న సింగనపల్లి గ్రామంలో గత 3 నెలల నుంచి మహిళలకు కోలాటం నేర్పించారు. ఈ సందర్భంగా గురువారం కోలాటం గురువు సుభహాన్ మాట్లాడుతూ కోలా టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కోలాటం అనగా పురాతన కళలను గుర్తు చేస్తూ మన హిందూ సాంప్రదాయ పద్ధతులను, కట్టు, బొట్టు మన ధర్మాన్ని తెలియ జేస్తూ ప్రజలను మేల్కొనపడమేనని, ఈ కోలాటం యొక్క సారాంశం అని తెలిపారు. గత3నెలల నుంచి శ్రీ శ్రీ వినాయక కోలాట బృందం పెద్ద ఎత్తున మహిళలు నేర్చుకున్నారు. కోలాటం నేర్చుకోవడం పూర్తయిన సందర్భంగా 20వతేదీ శనివారం శ్రీ శ్రీ వినాయక మహిళా కోలాటం బృందం వారు గజ పూజ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లుగురువు, గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం 5:30నిమిషాల నుంచి కోలాటం గజ పూజ కార్యక్రమం చిన్న సింగన పల్లె సచివాలయం ఆవరణము నందు జరుగునని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. కోలాటం వేసే ప్రదేశంలో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. కావున మండలంలోని కోలాటం అభిమానులు ,చుట్టుపక్కలగ్రామప్రజలుహాజరుకావాలని చిన్నసిం గన పల్లె శ్రీశ్రీ వినాయక మహిళ కోలాటం కమిటీ సభ్యులు కోరారు. ఈ నెలలోనే 12వ తారీకు ఒక బృందం ,14వ తారీకు ఒక బృందం గజ పూజ నిర్వహించారు. రేపు ఒక బృందము గజ పూజ నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. చిన్న సింగన పల్లెలో సుమారు 120 మంది మహిళలు,చిన్నపిల్లలు కోలాటం నేర్చుకున్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు గురువారం గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ,మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళికల గురించి ఏవిధంగా ప్రణాళిక వేసుకోవాలి.అలాగే గ్రామపంచాయతీ నిధులను ఏ విధంగా ఉపయోగిం చుకోవాలి వచ్చిన నిధులను ఏ ఏ అంశాలకు ప్రణాళికలు వేయాలి అనే విషయాలపైన గురువారం గ్రామపంచాయతీ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సి భాష జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ , ఎంపీడీవో వరప్రసాదరావు ,మండల విస్త రణ అధికారి మెహతాబ్ యాస్మిన్ , పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బొజ్జ రోషన్న



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** : పోరుమామిళ్ల పట్టణంలోని 16 ,18 వార్డ్‌లకు సంబంధించి 61, 62 ,65 ,66 బూత్ లలో బద్వేల్ నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ అభ్యర్థి బొజ్జ రోషన్న ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ వార్డుల లో ఆయన ప్రతి ఇంటిని తిరుగుతూ ప్రజలతో ఇష్టాగోష్టి గా మాట్లాడుతూ జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమలసుధాకర్,పార్టీసీనియర్‌నాయకులులేత్‌మిషన్‌షరీఫ్, సీత వెంకట సుబ్బయ్య, ఇమామ్ హుస్సేన్, బిజ్జా భాష, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు సీతా బాలాజీ, వెంకటేశ్వర్లు, సెట్టెం ప్రతాప్ ప్రొఫెసర్ భాష, మహబూబ్ బాషా, కరిముల్లా,మొగల్ చిన్న ,బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు టిడిపి పిలుస్తోంది రా కదలిరా

బహిరంగ సభను హోరెత్తిద్దాం - రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి



సభా ప్రాంగణంలో మాట్లాడుతున్న పుత్త..

**కమలాపురం మేజర్‌న్యూస్** : నియోజకవర్గ కేంద్రమైన కమలాపురంలోని సిఎస్ఐ ప్రాంగణంలో భారీ ఎత్తున జరిగే తెలుగుదేశం పార్టీ పిలుస్తుంది రా కదలిరా బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. కడపపార్లమెంటుస్థాయిలోశుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ బహిరంగ సభకుమాజీముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. నియోజక వర్గంలోని టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీఅభిమానులు,ప్రజలుపెద్ద ఎత్తున తరలివచ్చిబహిరంగసభను హోరెత్తిం చాలన్నారు. కమలాపురం నియోజకవర్గం నుంచి కాకుండా కడప పార్లమెంటు లోని టిడిపి నేతలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరవుతారన్నారు. ఈ బహిరంగ సభ నుంచే వచ్చే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలకు సమర శంఖం పూరించడం జరుగుతుందన్నారు.ఈబహిరంగ సభలో అశేష జనవాహిని చూసిపత్యర్థులగుండెల్లో రైళ్లను పరిగెత్తించాలన్నారు.అందరిసహకారంతో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు..


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## గ్రామీణ యువతకు ప్రోత్సాహం: ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

- విజేతలకు బహుమతులు అందజేసిన పుత్తా యువ నాయకులు..



**వల్లూరు మేజర్ న్యూస్** : గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడారంగంలో రాణించేందుకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి సహకారంతో ఏ. ఒబాయపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు, ఈ క్రీడా పోటీలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గురువారం పుత్తా యువ నాయకులు కృష్ణ చైతన్య రెడ్డి, లక్ష్మి రెడ్డిలు బహుమతి ప్రధానం చేశారు. ఈ క్రికెట్ పోటీల్లో ప్రథమ స్థానంలో సి. కొత్తపల్లె క్రీడాకారులకు రూ 50,,000 వేలు రెండవ బహుమతి అచ్చింత్రాయ పల్లి టీముకు రూ 30,000 వేలు అందజేశారు. ఈ సందర్భంగా పుత్తా యువనాయకులకు గ్రామ ప్రజలు, యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా అచింత్రాయ పల్లి ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని కమిటీ సభ్యులు సునీల్ కుమార్ రెడ్డి, ఎల్లారెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డిలను అభినందించారు, గెలుపు ఓటములు సహజమే అన్నారు, ఈ పోటీల్లో గెలుపొందకపోయినా నిరుత్సాహ పడకూడదని క్రీడల్లో బాగా రాణించేందుకు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలన్నారు, ఈ బహుమతి ప్రధాన సభలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల నాయకులు ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, మండల కార్యనిర్వ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి, అచ్చింతరాయపల్లె మామిళ్ళ చెన్నారెడ్డి, గూడూరు చల్లా సునీల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామకృష్ణారెడ్డి, కొప్పోలి శ్రీనివాసులు రెడ్డి ,కడప పార్లమెంటు ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ధర్మ వెంకటసుబ్బరాయుడు, కడప పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు పుత్తాఎల్లారెడ్డికార్యదర్శికొప్పుల చిట్టిబాబు మండల ఎస్సీసెల్ టిడిపి అధ్యక్షులు మద్దూరి సురేష్ రాజేష్ మాధవరెడ్డి ఇసుకపల్లి వెంకట సుబ్బారెడ్డి పెద్ద ఎత్తునటిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిపిడిపిపై శిక్షణ



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్దవటంలోని ఎంపీడీఓ కార్యాలయం సభా భవనంలో గురువారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జి.పి.డి.పి)పై సర్పంచ్‌లకు, ఎంపీటీసీ లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని ఇన్చార్జి ఎంపీడీఓ పులిరామ్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికలను ఏవిధంగా చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీనిధులనుఏవిధంగాఉపయోగించుకోవాలన్నారు.వచ్చిన బడ్జెట్‌నుఏ అంశాలకుప్రణాళికలువేయాలనే విషయాలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఉపమండలాధ్యక్షుడునారపురెడ్డి శ్రీనివా సులరెడ్డి,ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి,శివయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సయ్యద్ నూర్,సర్పంచ్లుఈశ్వర్ రెడ్డి, జానకిరామయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.



**సూర్య**
**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# తంబళ్లపల్లెలో టీడీపీ జెండా ఎగురవేస్తం...

టిడిపినేత దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి

**ములకలచెరువు,మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లెలో త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగుర వేస్తామని నియోజకవర్గ టీడీపీనేత దాసిరి పల్లి జయచంద్ర రెడ్డి టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడుకు హామీ ఇచ్చారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పిలుపు మేరకు గురువారం విజయవాడలో జయచంద్ర రెడ్డి, అచ్చంనాయుడిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా అచ్చం నాయుడు మాట్లాడుతూరీ తంబళ్లపల్లె నియోజక వర్గంలో టిడిపిని ముందుండి నడిపించాలని, నియోజక వర్గంలోనీ రాజకీయ అంశాలు,నెలకొన్నపరిస్థితులు గురించి చర్చించారు. పార్టీ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకొని పార్టీ కార్యక్ర మాలను , మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లాలని జయచంద్ర రెడ్డినీ ఆదేశించారు. రానున్న ఎన్నికల్లో తంబళ్లపల్లె కోటపై టీడిపి జెండా ఎగురువేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. నియోజక వర్గంలో వైసీపీ చేస్తున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. అంతే కాకుండా ఈ నెల 24న పీలేరులో జరిగే రా కదలిరా బహిరంగ సభను బలోపేతం చేసి విజయవంతం చేయాలని జయచంద్రారెడ్డి ని ఆదేశించారు.ఈ సమావేశానికి టీడీపిజాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు హాజరవు తారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు కలుపుకొని వెళ్లి పార్టీ బలోపేతంతో పాటు రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేస్తానని జయచంద్ర రెడ్డి హామీ ఇచ్చారు. అచ్చంనాయుడుని కలిసిన వారిలో మంత్రి గిరిధర్ రెడ్డి ఉన్నారు.



అచ్చం నాయుడుకు సన్మానిస్తున్న జయచంద్ర రెడ్డి

# మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సభను జయప్రదం చేసెందుకు తరలిరావాలి

**కలసపాడు మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాకదలి రా కార్యక్రమంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా కమలాపురంలో నిర్వహించే తెలుగుదేశం పార్టీ జాతీయఅధినేత సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని జన సమీకరణలో భాగంగా బద్వేల్ నియోజకవర్గంలోని కలసపాడు మండలానికి సంబంధించి అన్ని పంచాయితీలలోని గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు గోపారపు వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ రాచమల్ల శ్రీనివాసరెడ్డి, బద్వేలునియోజకవర్గ అబ్జర్వర్ గడ్డం రామకృష్ణారెడ్డి ,కల్లూరు జయ రాములు , పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి ,బారెడ్డి నారాయణరెడ్డి ,తదితరులు పర్యటించి ప్రజలను చైతన్య వంతం చేయడం జరిగిందని అదేవిధంగా సభను జయప్రదం చేసే దానికి ప్రతి ఒక్కరు ఈ వాతావరణంతో ముందుకు వచ్చి సహకరించవలసిందిగా అందరిని కోరడం జరిగి%శీ%దన్నారు.ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



# ఓం శాంతి బ్రహ్మకుమారి వారు శాంతి యాత్ర..



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారు గురువారం బ్రహ్మ బాబా స్మృతిదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి ములకలచెరువు ప్రజలు అందరూ శివ పరమాత్మ స్మృతిలో ఉంటూ శాంతిగా ఆహ్లాద కరంగా ఉండాలని కోరుతూ పట్టణ వీధులలో ఓం శాంతి యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరీయ సేవలో బ్రహ్మకుమారీస్,బి కె యశోద తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి హుండీ ఆదాయం 1,86,000

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ తల్లి హుండీ లెక్కింపు గురువారం దేవాదాయ శాఖ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఉండిఆదాయం1,86,000 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి రవీంద్ర రాజు తెలిపారు. అక్టోబర్ 19 నుంచి జనవరి 18 తారీకు వరకు ఉండి ఆదాయం వచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సామల నరసింహారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.



# ఈనెల 22న ప్రమాణ స్వీకారోత్సవం

## – గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు పాలకమండలినూతనఛైర్మన్ కావలి క్రిష్ణతేజ పేర్కొన్నారు. గురువారంఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఈనెల 20న జరగాల్సిన ప్రమాణస్వీకారోత్సవం22న మార్పు చేయ డంజరిగిందన్నారు. 22 వ తేదీ సోమవారం ఉదయం గండి దేవస్థానం నందు అంగ రంగ వైభవంగా నూతన పాలక మండలి సభ్యులతో పాటు ఛైర్మన్ ప్రమాణ స్వీకారో త్సవం జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. కావున ఈ విషయాన్ని ప్రతిఒక్కరూగమనిస్తూ.. విజయవంతం చేసేదిశగా కృషి చేయాలని కోరారు. అలాగే నూతన పాలక మండలి ఆధ్వర్యంలో గండి దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపనున్నట్లు వివరించారు. అంతేకాకుండా అధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అయోధ్యలో జరిగే శ్రీరాముని ఆలయ ప్రారంభోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# జగనన్నసురక్ష 2 క్యాంపును సద్వినియం చేసుకోండి

## – ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు

**దువ్వూరు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనిచింతకుంట సచివాలయం 2 లో నేడు శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక వైద్యాధికారురి డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు చింతకుంట సచివాలయం 2 నందు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష 2 క్యాంపు జరుగునని ఆయన తెలిపారు. ఈ క్యాంపుకు కడప రిమ్స్ హాస్పిటల్ నుంచి జనరల్ సర్జరీ జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరవుతారనితెలిపారు. కావున చింతకుంట సచివాలయ 2 పరిధిలోని గ్రామాలప్రజలు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తెలిపారు.

# ఎమ్మెల్యే ఆచూకీ చూపాలంటు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అంగన్వాడీలు





**మైదుకూరు మేజర్‌న్యూస్ :** అంగన్వాడి జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా 38,రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే, మైదుకూరు ప్రాజెక్ట్ దువ్వూరు ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 1000మంది 38,రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ఈ ప్రాంతపు ఎమ్మెల్యే రఘురాం రెడ్డి గారు కనీసం ఒక్కసారైనా అంగన్వాడీల మొర ఆలకించడానికి రాకపోవడానికి నిరసిస్తూ మాఎమ్మెల్యే ఎక్కడున్నాడో ఆచూకీ చూపాలంటూ మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కి ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి.శివకుమార్ ఏఐటీయూసీ నియోజక వర్గం నాయకులు శ్రీరాములు శివరామ్, యూని యన్ నాయకురాళ్ళు ధనలక్ష్మి భారతి, చెన్నమ్మ, లక్ష్మి,అనురాధ, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగ లక్ష6,000 మంది జిల్లాలో 6000 మందికి పైబడి నియోజకవర్గంలో దాదాపు 1,000మంది 38 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారని సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ మొక్కవోని ధైర్యంతో తమ డిమాండ్ల కోసం అత్యంత న్యాయబద్ధంగా అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తున్నారని తెలిపారు, ఇన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ఈ ప్రాంతపు ఎమ్మెల్యే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని తమ దగ్గరికి వచ్చి తమ కష్టాలను వినే పరిస్థితి కూడా లేదని ఎమ్మెల్యే ఇంటికి స్వయంగా అంగన్వాడీలు వెళితే కనీసం అటు వైపు కూడా రాలేదని, పోలీసులద్వార అక్కడినుండి పంపించి వేశారని 38 రోజులుగా పదుల సార్లు మైదుకూరుకు వచ్చిన ఎమ్మెల్యే గారికి అంగన్వాడీల ఆక్రందన విడిపించకపోవడం ఆశ్చర్యంగా ఉందని ఇంతమంది మహిళలు ప్రతిరోజు రోడ్డు మీదికి వచ్చి ఆందోళన చేస్తుంటే కనీసం పరామర్శించడానికి కూడా ఎమ్మెల్యే రాకపోవడం దురదృష్టకరమని అందు కోసమే 38 రోజులుగా ఎమ్మెల్యే అందుబాటు లో లేకపోవడంతో ఆయన ఎక్కడున్నాడో ఆచూకీ చూపాలంటు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని వారు తెలిపారు, సమస్యల పరిష్కారం కోసం నిన్నటి నుండి విజయవాడ ధర్నా చౌక్ నందు ఆమరణ నిరాహార దీక్షలకు 15 మంది యూనియన్ రాష్ట్ర నాయకులు సిద్ధపడ్డారని, ఇప్ప టికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచేనిర్ణ యంచేయాలనివారుడిమాండ్ చేశారు,దీక్షల్లో కూ ర్చున్న వారికి ఏదైనాజరిగితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఏఐటియు నాయకులు, గురవయ్య, వ్యవసాయకార్మిక సంఘంనాయకులు.రాయప్పా, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి,అజయ్ కుమార్, రాజరమాదేవి, రామతులసి, అంజనాదేవి, మంజుల,అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సుగవాసి ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలలో పాల్గొన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో,మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు సుగావసి ప్రసాద్ బాబు పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డిగురువారంఉదయంతెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు టీటీడి పాలకమండలి మాజీ సభ్యులు సుగావసి ప్రసాద్ బాబును కలసిజన్మదినశుభాకాంక్షలుతెలిపారు,అనంతరంమాజీఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిమాట్లాడుతూభగవంతుడికృపతోప్రసాద్‌బాబుఇలాంటి సంతోషకర జన్మదిన వేడుకలను మరిన్నో జరుపుకోవాలని, తన రాజకీయ, ప్రజాజీవితంవిజయవంతంగాకొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు

# గంగమ్మ జాతర,వారాంతపు పూలు టోల్గేట్ వేలం పాట



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మార్చి నెల 11,12 తేదీల్లో జరగబోవు గంగమ్మ జాతరకు సంబంధించిన వారాంతపు పూలు టోల్గేట్ వేలం పాటను గురువారం స్థానిక గంగమ్మ ఆలయంలో నిర్వహించారు. ఏడాది పాటు పూలు విక్రయం కొరకు వేలంపాట నిర్వహించగా 1,90,000 వేల రూపాయలు, అలాగే విడిదినంలలో టోల్గేట్ 75,000 వేల రూపా యలు, తలనీలాలు 4,00,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రవీంద్ర రాజు తెలిపారు. సంబర్ నెలలో కొబ్బరికా యలు టోల్గేట్ తలనీలాలకు సంబంధించిన ఏడాది మొత్తం జాతర ఆదాయం 34,25,500 వచ్చినట్లు ఆయన తెలిపారు. రాబోవు గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని సౌకర్యాలు వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సామాల నరసింహారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ రాక ముందే పోలీసుల అత్యుత్సాహం ఎందుకు : ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎన్నికల కోడ్ రాక ముందే పోలీసుల అత్యుత్సాహం ఎందుకని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన బంగారు అంగళ్ళ కూడలి వద్ద షామియానా వేసి మరీ ఆయన నిరసన వ్యక్తం చేస్తూ, ఇకనైనా వ్యాపారస్తులపై పోలీసుల వేధింపులు ఆపాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో వ్యాపారులు, వర్తకులు బిక్కుబిక్కుమంటూ వ్యాపారాలు చేస్తున్నారని, కాపుకాసి మాటు వేసి మరి పోలీసులు తనిఖీల పేరుతో వ్యాపారస్తులను వేధించడం సరికాదన్నారు. సామాన్యుల దగ్గర నుండి వ్యాపారస్తుల వరకు పోలీసుల తనిఖీలు పెద్ద సమస్యగా మారిందని, కరోనా తర్వాత వ్యాపారాలు పొంచుకున్నాయని ఆనందించే లోపు, రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలీసుల తనిఖీలు వ్యాపారస్తులను బెంబేలెత్తిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకించి బంగారు అంగళ్ళు, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద తనిఖీలు చేపట్టడం ఏమిటని ఎమ్మెల్యే రాచమల్లు పోలీసులను ప్రశ్నించారు. పోలీసులు తనిఖీలు ఆపక పోతే వ్యాపార వాణిజ్య వర్తక సంఘాలు సామూహికంగా బంద్ చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఆయన హెచ్చరించారు. బాధ్యత గల ప్రభుత్వమే సమస్యను సృష్టిస్తే ఎలా అంటూ, వరుస దాడుల నేపథ్యంలో వ్యాపారులలో ఆందోళన మొదలైందని, రాజకీయ వర్గాలకు చెందిన నాయకుల వాహనాలను పోలీసులు తనిఖీ చేయాలని, వ్యాపార వర్తకులను వేధించవద్దంటూ ఆయన హితవు పలికారు. త్వరలో ఈ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని, పోలీసులు వ్యాపారస్తులకు సహకరించి ఎన్నికల కోడ్ నియమ నియమావళి వచ్చేవరకు తనిఖీలు ఆపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలపై పోలీసు అధికారులు వివరణ ఇవ్వాలని ఆయన కోరుతూ, తాను నిరసన తెలుపుతున్న ప్రాంతానికి పట్టణ పోలీస్ స్టేషన్లలో విధులు



నిర్వహిస్తున్న సిఐలను పిలిపించి వారి వివరణ తీసుకున్నారు. శుక్రవారం విజయవాడలోని డీఐజీ కార్యాలయానికి వెళ్లి సమస్యను తెలియజేయనునట్లు తెలిపారు. అనంతరం అక్కడికి విచ్చేసిన వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ సిఐ లకు ఆయన పరిస్థితి వివరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, వ్యాపార, వర్తక సంఘాల అధ్యక్షులు, సభ్యులు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, పట్టణ మహిళాధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మంది అరెస్ట్ : పేకాట రాయుళ్లు అరెస్ట్

**కాశినాయన మేజర్‌న్యూస్ :** కడప జిల్లా శ్రీ అవధూత కాశినాయన మండలంలోపేకాట రాయలు అరెస్ట్, , కాశి నాయన మండలం పిట్టిగుంట గ్రామంలో గురువారం సాయంత్రం పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్టు చేసి వారి దగ్గర ఉన్న నాలుగు వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అమర్నాథ్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలో సిబ్బంది దాదావలి సుధీర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పోలీసు సిబ్బందిని వృత్తి పట్ల వారికి ఉన్నటువంటి నిబద్ధతను నిజాయితీని మరొకసారి రుజువు చేసుకున్నారని నరసాపురంపోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాల ప్రజలు తెలియజేశారు



## డీసీసీ జనరల్ సెక్రెటరీగా నియామక పత్రాన్ని అందుకున్న మహమ్మద్ అలీ

రాయచోటి, మేజర్ న్యూస్: రాయచోటి పట్టణానికి చెందిన పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిసిసి జనరల్ సెక్రెటరీగా నియమి తులయ్యారు. గురు వారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లా బకష్ చేతుల మీదుగా నియా మక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాల్సిన అవసరం, ఈ దేశానికి రక్షించు కోవలసిన అవసరం ఉంది. క్రమశిక్షణతో. నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. అనంతరం పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ మాట్లా డుతూ నాకు ఈ పదవి రావడానికి, ప్రత్యక్షంగా పరోక్షంగా సహ కరించిన డీసీసీ అధ్యక్షుడు అల్లాబకష్,పీసీసీ రాష్ట్రమీడియాచైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ,రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు కత్వాల్ మహమ్మద్ రఫీ, డిసిసి చీఫ్ సెక్రెటరీ అమీర్, కాంగ్రెస్ పార్టీ సోదర, సోదరీమణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నా మీద నమ్మకం ఉంచి నన్ను డీసీసీ జనరల్‌సెక్రటరీగాఏన్నుకోబడశుభ సందర్భంలో కాంగ్రెస్‌పార్టీబలోపేతంచేయడానికిఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా, నా వంతు కృషి చేస్తానని, నాకు ఇచ్చిన ఈ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలోజిల్లాకిసాన్ సెల్ అధ్య క్షుడు చెన్న కృష్ణ, జిల్లా సెక్రెటరీ బషీర్, మీడియా చైర్మెన్ నరేష్, పట్టణాధ్యక్షుడు ఖాదర్, సేవాదళ్ అధ్యక్షురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

## పేకాట రాయుళ్లు అరెస్ట్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవికి వచ్చిన సమాచారము మేరకు పోరుమామిళ్ల ఎస్సై.మల్లికార్జునరెడ్డి మరియు వారిసిబ్బంది తో పోరుమామిళ్ల పట్టణం సీనప్ప బావి వీధికి దగ్గర కంపచెట్లలో పేకాట ఆడుతున్నముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,130/- డబ్బును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## డ్వాక్రా గ్రూపు నుంచి తన తొలగింపు అన్యాయం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** డ్వాక్రా గ్రూపు నుంచి తన తొలగింపు అన్యాయమని చౌడూరుకు చెందిన దుర్గ స్వయం సహాయక సంఘం రెండవ లీడర్ మందగిరి జయ లక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ గత 15 ఏళ్లుగా తాను గ్రూపులో క్రమం తప్పకుండా బ్యాంకు రుణాలు చెల్లిస్తున్నాన్నారు. యానిమేటర్ ఇమాంబి, గ్రూప్ ఫస్ట్ లీడర్ వెం కటలక్ష్మమ్మలు కుట్ర పూరితంగా తనను సంఘం నుంచి తొలగించారని పేర్కొన్నారు. తన స్థానంలో మరోకరిని నియమించుకుని బ్యాంకు రుణాలు తీసుకున్నార న్నారు. తనను ఎందుకు తొలగించారో చెప్పడం లేదని దీనిపై డ్వామా పీడీ, కలెక్టరుకు స్పందనలో ఫిర్యాదు చేసిన ఎటు వంటి చర్యలు తీసు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను గ్రూపులో కొనసాగించడానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని తనను తొలగిం చిన యానిమేటర్, గ్రూపు మొదటి లీడర్ పై చర్యలు తీసుకోవాలన్నారు.